ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తి రెడ్డి,సూది నర్సిరెడ్డి, కందాటి నిఖిల్‌రెడ్డి, వాకిటి మచ్చేందర్‌రెడ్డి, సోలి పురం నర్సిరెడ్డి, శ్యామల బక్కారెడ్డి , సూది శ్రీనివా స్‌రెడ్డి, కుమారస్వామి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ రీజియన్

సోమవారం | డిసెంబర్ 18,2023 | www.navatelangana.com

సర్వేనెంబర్ 963 వక్ఫ్‌బోర్డు పై విచారణ జరపాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం భారత్ టాకీస్ ఎదురుగా వర్ఫ్ బోర్డ్ సర్వేనెంబర్ 963 లో పూర్తిస్థాయిలో విచారణ జరిపి నకిలీ ధ్రువీకరణ పత్రాలు అందజేసిన వారిపై భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం ఆ స్థలాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ రెవెన్యూ అధికారులు విచారణ జరపాలన్నారు.భారత్ టాకీస్ ముందు సర్వేనెంబర్ 963లో నకిలీ సర్టిఫికెట్లు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమాలకు గురి కాకుండా ఆ భూమిలో హద్దులు కడీలు పాతి ఫిన్సింగ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, పట్టణ కమిటీ నాయకులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

పీడీకి.. అండా.. దండా వారే..!

- అవినీతి, ఆరోపణలపై డిప్యూటేషన్ అధికారులు
- మూడింటిలో ఒక్కటి ఉండదు
- ఎక్కడో పనిచేస్తున్నట్టు చెప్పి జీతం తీసుకుంటారు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం
- నేరుగా ప్రజాదర్బార్‌కే వెళ్తున్న ఫిర్యాదులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్ల గ్రామీణాభివృద్ధి అధికారి అండదండలతో కొంత మంది అండగా ఉంటూ అధికారులు (ఈసి)లు జీతాలు తీసుకుంటారు. విచిత్రం ఏంటంటే వీరు ఎక్కడ డ్యూటీ చేస్తారో చెప్పరు.. ఎవరికి తెలియదు. గూడుపుటానిల రహస్యంగా ఉన్న ఆ విషయం ఒక్క డిఆర్డిఏ పీడీకి తప్పా మరెవరికి తెలియకపోవడం గమనార్హం. డీఆర్డిఓ పీడీకి వారు అంటే అమితమైన అభిమానం. వారిపై అవినీతి, ఆరోపణలు వస్తున్నా వారినే ఏరి కోరి డిప్యూటేషన్‌పై బదిలీ చేయించుకొని అండగా పెట్టుకుంది. వీరిలో ప్రధానంగా అబెద్ అబ్దుల్ వదూద్‌ఖాన్, జి.రఘువీర్‌లు పదేండ్లుగా నుండి నల్లగొండలో జీతం తీసుకుంటూ హైదరబాద్ టీఎస్ ఐపాడ్‌లో రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఇక్కడకాని, అక్కడకాని అటెండెన్స్ ఉండదు. మువెంట్ రిజిస్టర్ ఉండదు. టూర్ డైరీ ఉండదు. కేవలం అక్కడ పనిచేస్తున్నట్లు డ్యూటీ సర్టిఫికేట్ పెట్టి ప్రతినెలా జీతం తీసుకుంటున్నారు. వారు ఒకవేళ వాస్తవంగా అక్కడ పనిచేస్తు ఉన్నట్లైతే రిసోర్స్ ఫీజు తీసుకోకూడదు. కానీ వారు నల్లగొండలో జీతం తీసుకుంటూ హైదరాబాదులోని టీఎస్ ఐపాడ్‌లో రిసోర్స్ ఫీజు తీసుకొంటు రెండువైపులా సంపాదిస్తున్నరు. దీనిపై అనేకమంది సమాచారహక్కు ద్వారా వివరాలు కావాలని అడిగినా ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం విశేషం. దీనిని బట్టి వారి వెనకాల ఎవరు ఉన్నారనేది స్పష్టం అవుతుంది. కేవలం వాళ్ల మాత్రమే కాకుండా నాంపల్లిలో పనిచేసే జెర్పుల తుల్స్యా, అనుములలో పనిచేసే వీసం నాగరాజు, కట్టంగూర్ లో పనిచేసే యండి. లాయక్ అలీ, గుర్రంపోడ్ మండలంలో ఏపీవోగా పని చేస్తున్న కంచర్ల గోపాల్ రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలోని డీఆర్డిఓ కార్యాలయానికి డిప్యూటేషన్ పై వచ్చారు. అయితే ఏపీవో మాత్రం విధులకు గైర్హాజరవుతూ అక్రమ డిప్యుటేషన్ పొంది ఇక్కడి నుండే డ్యూటీ సర్టిఫికేట్ పంపి జీతం తీసుకొని పీడీ అండదండతో యథేచ్ఛగా బయట తిరుగుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

డిప్యూటేషన్ పై పని చేస్తున్నది వీరే..

DRDO, Nalgonda	CRD/EC/00627	Abed Abdul Wadood khan EC
DRDO, Nalgonda	CRD/EC/00791	G. Raghuveer EC
Nampalle	CRD/EC/00835	Tholchya Jarpula EC
Anumula	CRD/09248	VEESUM NAGARAJU EC
Kattangur	CRD/WCC/02155	Md Layaqali EC
GURRAMPUD	CRD/05814	Kancharla Gopal Reddy



టీఏలే ఈసీలుగా...

ఇదిలా ఉంటే మరో పక్క జిల్లాలోని కొన్ని మండలలో, ఏపీవో, ఈసీలు లేక టిఏ లకే ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చి అదనపు పనిబరం మోపుతున్నారు. ఉదహరనకు అనుముల, త్రిపురారం, నాంపల్లి, మునుగోడు, గుర్రంపోడు మండలాలలో టీఏలకే, ఏపీవో, ఈసీ బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీంతో ఓ పక్క టిఏగా, మరోపక్క ఈసీ గా రెండు రకాల విధులు నిర్వహిస్తున్న టిఏలు బలవుతున్నారు. సామాజిక తనికికి బద్యులై షోకాజ్ నోటీసులు, రికవరీలు, సస్పెన్షన్, కొన్నిసార్లు టెర్మినేషన్ కు గురికావలసి వస్తుంది. దీంతో చేసేదేమీ లేక టిఏ లు తలలు పట్టుకొని ఇదేం ఖర్మరా బాబు అంటూ వాపోతున్నారు.

పట్టింపులేని అధికారులు...

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో గత కొంతకాలంగా అవినీతి, అక్రమాలు జరువాగుతున్నయని ఆరోపణలు వస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం. విషయంపై అనేకమార్లు అనేక సందర్భాలలో గతంలో జిల్లాలో పనిచేసిన కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేవనేది వాస్తవం. గతం 2 సంవత్సరాల కింద డీఆర్‌డీఏ పీడీ వేధింపులు భరించలేక ఏపీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. అప్పటి అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) విచారణ చేసినప్పటికీ విచారణలో ఏమి జరిగింది అనేది ఇప్పటికి ఎవ్వరికి తెలియదు. అదేవిదంగా అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (సెర్ప్) పీడీ వేధింపులు భరించలేక సెర్ప్ సీఈఓ కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును కూడా జిల్లా అధికారి విచారణ చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.పీడీపై ఇప్పటికే వచ్చిన అనేక ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటం గమనార్హం. ఇటీవలే ఓ టెక్నికల్ అసిస్టెంట్ కూడా హ్యుమన్ రైట్స్‌కు పిర్యాదు చేసినట్లు తెలిసింది.అంతేకాకుండా మరొక సామాజిక కార్యకర్త లోకాయుక్త తోపాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ ఫిర్యాదుల పైన కూడా ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరగలేదు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నూతనంగా కలెక్టర్ అయిన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని,అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు ఆ సంస్థ ఉద్యోగులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.అయితే ఇప్పటికే డీఆర్డీఓలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రజా దర్బార్‌లో నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే కొందరు ఫిర్యాదు చేయడం గమనార్హం.



పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన రూ 2 లక్షల రైతు రుణమాఫీ రైతుబంధు పెంపు, రేషన్ కార్డులు, పేదవారికి ఇల్లు, ఇళ్ల స్థలాలులు పంపిణీ చేయడంతో పాటు మిగిలిపోయిన పోడు భూముల, పార్ట్ బి సర్వే చేయని భూములను సర్వే చేయించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్యలు సమస్యలపై ఇచ్చిన హామీలను సత్వరమే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. ఇప్పుడు నడుస్తున్న శాసనసభ సమావేశాలలో ప్రజా సమస్యల పరిష్కారంచడానికి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగడానికి కావాల్సిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని పక్షాల అభిప్రాయాన్ని తీసుకొని రాష్ట్ర అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజలతోనే ఉంటూ ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీనియర్ నాయకులు దయానంద్, ఎర్రనాయక్, కాజా మొహిద్దిన్, శ్రీహరి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ క్రీడలలో 'ఎస్ఎల్ఎన్ఎస్' ప్రథమస్థానం కైవసం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్ కళాశాల హ్యాండ్ బాల్ క్రీడలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారు.గెలుపొందిన క్రీడాకారులలో ఈశ్వర్, నరేష్, శ్రీధర్, రమేశ్‌లు యూనివర్సిటీ సౌత్ జోన్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంజి రమేష్ తెలిపారు. కళాశాల కార్యదర్శి ఆర్.సుకేశ్‌రెడ్డి సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనందుకు హర్షం వ్యక్తంచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ తమ క్రీడాకారులు గతంలో వివిధ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకునేలా శిక్షణ ఇచ్చిన కళాశాల వ్యాయామ అధ్యాపకులు బి. పాండురంగాన్ని అభినందించారు. క్రీడాకారులను అధ్యాపకులు, అద్యపకేతర సిబ్బంది జి.స్నేహలత, పి.బాల్ రెడ్డి, కె.కిష్టయ్య, యస్ సత్యనారాయణ, ఎస్.రామకృష్ణ, కె.బాలరాజు, ఎస్ సుధ, శశి కిరణ్, శివ నాగేందర్, యాదగిరి రాజు అభినందించారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి అఖిలపక్ష పార్టీలను పిలిచి సమావేశపర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం స్థానిక శాసనసభ్యులు అఖిలపక్ష పార్టీలను సమావేశపర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ కోరారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా అనేక గ్రామాల్లో సమస్యలు ఉన్నాయన్నారు.గత పాలకులు గ్రామాల అభివృద్ధిని మర్చిపోయి పదవులను కాపాడుకోవడం కోసం పాకులాడారే తప్ప అభివృద్ధిని మరిచారని విమర్శించారు.నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు దూరమయ్యాయన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో అంతర్గత డ్రయినేజీ, సీసీరోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మెరుగుపర్చి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలు వినడానికి కూడా సమయం ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం ప్రత్యేకమైన సమయం కేటాయించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు.మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక శాసనసభ్యులు అఖిలపక్ష పార్టీలను సమావేశం ఏర్పాటుచేసి అభివృద్ధిపై చర్చించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహా, గడ్డం వెంకటేశ్, మండలకార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, రాగిరు కృష్ణయ్య పాల్గొన్నారు.





గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-మునగాల

ప్రతి పల్లెటూరుకి ఆర్టీసీ బస్సు సౌక ర్యం కల్పించి మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తేవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలకు పల్లె వెలుగు బస్సు నడవటం లేదని చెప్పారు. ఫలితం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత ప్రయాణం అందని ద్రాక్షలా మిగి లిందన్నారు ఇటీవల కాలంలో రాష్ట్రం ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించినప్పటికి గ్రామీణ ప్రాంత మహిళలకు మాత్రం నిరాశే మిగిలిందన్నారు.బస్సు సౌకర్యం లేని కారణం వి ద్యార్థులు కూడా తిప్పలు పడుతున్నా రని తెలిపారు.తక్షణమే ప్రతి పల్లెటూరి కి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రభు త్వం చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని మహిళలందరికి వర్తింపజేయాలని సూ చించారు. ఈ సమావేశంలో శాఖ కార్య దర్శి నందిగామ సైదులు,మాజీ సర్పం చ్ రావులపెంట వెంకన్న, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్నసైదులు ములకలపల్లి సైదులు, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు జిల్లా జట్టు ఎంపిక



నవతెలంగాణ-భువనగిరి

ఈ ఫిబ్రవరిలో గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల పాల్గొనే 14,16 సంవత్సరాలలోపు బాలబాలికల జిల్లా స్థాయి ఎంపికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర క్రీడామైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు , తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర పరిశీలకులు టి. శంభులింగం క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. బాల బాలికలకు వేరు వేరు విభాగాల్లో పరుగు పందెం,ట్రై అథ్లెన్, షాట్ పుట్,లాంగ్ జంప్,హై జంప్,వివిధ ఎంపికలు నిర్వహించారు.ఈ అథ్లెటిక్స్ క్రీడా ఎంపికలకుకు జిల్లాలోని వివిధ మారుమూల గ్రామాల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సందర్భంగా పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉత్తేజంతో పాటు క్రమశిక్షణ, మానసిక వికాసం, ఐక్యత, సోదరభావం అలవడుతుందని అన్నారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడా కారులు అత్యంత ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించాలన్నారు. జిల్లాస్థాయి పోటీల విజేతలకు మెడల్స్ , సర్టిఫికేట్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్, కోశాధికారి గోనురు శ్రీనివాస్, నక్కలసత్యనారాయణ, మాటూరి వినోద్, కబీరుద్దీన్,కృష్ణ,శోభ,యాదగిరి, సునీల్,మహేష్, రాకేష్, పవన్, సాయి కిరణ్, నవీన్, సాయి, గణేష్, సతీష్, దేవేందర్, అరుణ్, శివ,హరీష్,ప్రశాంత్ పాల్గొన్నారు.

విజేతలు వీరే..

అండర్ 16బాలుర విభాగంలో 60మీ. జి. వసంత్ కుమార్,జి.హరీష్, కే అనిల్ కుమార్600మీ. 1.శీను నాయక్ ,2. ఎన్ నవీన్, 3. కే అనిల్ కుమార్, లాంగ్ జంప్,1. జి వసంత్ కుమార్,2. ఎల్. సురేష్, 3. ఎం నవీన్, హై జంప్ 1. ఆర్ శ్రీరామ్, 2. ఎం సాయి తేజ 3. ఎం మనోజ్ కుమార్, షా ట్ పుట్,1. అన్వేష్, 2. ఆర్ చందు, 3. వి శివ, జావెలిన్ త్రో1. కే శ్రీను నాయక్, 2. అన్వేష్, 3. వి శివ, అండర్ 16 విభాగం లో బాలికలు 60మీ. 1. వి వెన్నెల,2. పి శిరీష3. బి వరలక్ష్మి, 600మీ. 1. వై సంజన, 2. వి అంకిత,3. బి లాస్య, లాంగ్ జంప్1. జై శ్రావణి, 2. వి వెన్నెల 3. బి వరలక్ష్మి హై జంప్ లో 1. ఎస్ పూజ, 2. పి మనిషా, 3. వి కీర్తి, షాట్ పుట్1. షణ్మిత, 2. ఏం జయశ్రీ, 3. ఆర్ స్వాతి జావెలిన్ త్రో1. ఎస్ షణ్మిత, 2. ఆర్ స్వాతి, 3. జి ఐశ్వర్య, అండర్ 14 విభాగం లో బాలురు 60మీ. 1. మరికొండ గణేష్, 2. రిత్విక్ రెడ్డి 3. జి కార్తీక్, 600మీ. 1. మరికొండ గణేష్,2. జి కార్తీక్, 3. డి ఉదయ్‌లాంగ్ జంప్1. ఎం గణేష్, 2. కార్తీక్ రెడ్డి,3. కార్తీక్ , హై జంప్, 1. పి సిద్దార్థ్, 2. కే విజ్ఞాన్.3. పవన్ కళ్యాణ్, షాట్ పుట్1.ఎం అక్షయ్, 2. ప్రదీప్, 3.యశ్వంత్, అండర్ 14 విభాగం లో బాలికలు60మీ.1. రాజేశ్వరి, 2.సంజన,3.వైశాలి,600మీ.,1. సంజన, 2. శ్రావణి,3.షణ్ముక్ ప్రియ

లాంగ్ జంప్1. రాజేశ్వరి, 2. నవణీత,3. అక్షయ.షాట్ పుట్1.మధుప్రియ,2.ఐశ్వర్య 3.దీపికా ఉన్నారు.

103వ ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో శ్రీ ఆర్‌కే.హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారి సమస్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా నేడు 103వ ఉచిత వైద్య శిబిరాన్ని బొమ్మలరామారం మండలం మరియాల గ్రామం నందు ఎంపీటీసీ ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉచిత మెగా వైద్య శిబిరంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ అశ్లేష, దంత వైద్య నిపుణురాలు, సిద్దిరాములు, అడ్వకేట్ గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు.శిబిరంలో రోగులకు బీపీ, షుగర్, న్యూరోపతి, బీఎండీ, లివర్ స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్టు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



అయోధ్య రామాలయం అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అయోధ్య రామయ్య అక్షింతలను ఆలేరు పట్టణంలో ఆదివారం శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు పంపిణీ చేశారు. అంతకుముందు పొలసీ తలీకారణ కేంద్రం నుండి శ్రీ కనకదుర్గ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వితరణ చేసేందుకు డబ్బు చప్పులతో (అక్షితలకు) భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప,శివ స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం(1995-96) సంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమగత మధురస్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆటపాటలతో ఆనంద పరవశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివన్నగూడ సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్ పాల్గొని పూర్వ విద్యార్థులు చెప్పే తీపి జ్ఞాపకాలను విని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చెరుకు రమేష్ గౌడ్ (ఆర్గనైజర్), ఈసం సుందర్, రాంరెడ్డి, బుడ్డి యాదగిరి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్లబోతు యాదయ్య, వారాల రాజు, డాక్టర్ పద్మజ, శ్రీదేవి, పుష్పలత, కంచికట్ల శ్రీను, అబ్బయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

తమ మొక్కులను తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, తుంగతుర్తిలో మందుల సామేలు గెలవాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భద్రాచల సీతారామచంద్రస్వామిని ఆదివారం దర్శించుకుని తలనీలాలు సమర్పించుకుని తమమొక్కులను తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నర్సింహ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నిమ్మల నిరంజన్, మామిడి విజయ్‌కుమార్, మామిడి నాగరాజు, కుంభం రవీందర్, ఎల్మకంటి యాదగిరి, గీస సురేష్, దడిగల శేఖర్, మామిడి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు కొమారి భిక్షం ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.ఆదివారం లక్ష్మీ నర్సింహ హమాలీ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబీకులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. సిమెంట్, ఐరన్ షాపులు యజమానులు రూ.11 వేలను,ఫర్టిలైజర్ షాపుల నుండి రూ.4 వేలు ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, హమాలీలు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి పరీక్షే!

- సవాల్‌గా మారనున్న అభివృద్ధి
- నిధులు తేవడం కష్టమేనా...?
- రాబోయే పంచాయతీ, స్థానికసంస్థల ఎన్నికల్లో నెగ్గుకు రాగలరా..!

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో సూర్యాపేట ఎమ్మెల్యే,మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి అంశం సవాల్‌గా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తేవడం అతి పెద్దసమస్య కానుంది.సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ తమ పార్టీ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గాలకు మాత్రమే పెద్దపీట వేస్తూ నిధులు ఇవ్వడం చూస్తుంటాం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇది సర్వ సాధారణంగా జరిగే తంతే. ఇలాంటి పరిస్థితుల్లో సూర్యాపేట నుంచి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన జగదీశ్‌రెడ్డికి నిధులు తీసుకురావడం పెద్ద పరీక్షే. ఎన్నికల ప్రచార సమయంలో ఆయన ఇచ్చిన హామీలైన ఐటీ హబ్,మూడు ట్యాంక్ బండ్లు ఉన్న ఏకైక పట్టణంగా సూర్యాపేటను మారుస్తానన్నారు.నల్లచెరువును నెక్లెస్‌రోడ్‌గా ఉర్లుగొండ లింగమంతుల స్వామి గుట్టలు, పిల్లలమర్రి, ఫణిగిరి, మూసి ప్రాజెక్టులను కలిపి సూర్యాపేటను పర్యాటక క్షేత్రంగా మార్చడం డ్రైపోర్ట్, ఇండస్ట్రియల్ పార్కుతో 20 వేల మంది యువతీ యువకులకు ఉపాధి.. నల్లచెరువును నక్లేస్ రోడ్డు చేసి సుందరమయం చేయడంతో పాటు త్వరలోనే జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం జగదీశ్‌రెడ్డికి కత్తిమీద సామే...



నిధులు తేవడం సాధ్యమయ్యేనా...

ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తీసుకురావడం సాధ్యమయ్యేనా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలు తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు మాత్రమే మొదట నిధులు మంజూరు చేస్తాయి. ఇది బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనూ జరిగింది. ఈ క్రమంలో జగదీశ్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకురావడం అతిపెద్దటాస్క్ కానుంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో పాటు వ్యక్తిగత హామీలను సైతం ఇచ్చారు. ఆ హామీల అమలుకు సైతం నిధులు కావాల్సి ఉంటుంది. దీంతో పాటు ప్రభుత్వాన్ని ఒప్పించి జీవోలు తీసుకురావాల్సిన హామీలు కూడా ఉన్నాయి. ఇందులో మరీ ముఖ్యంగా సూర్యాపేట ను సుందర నగరంగా తీర్చిదిద్దుతా అన్నారు.మూడు ట్యాంక్‌బండ్లు ఉన్న ఏకైక పట్టణంగా సూర్యాపేటను మారుస్తానన్నారు.నల్లచెర్వు నెక్లెస్ రోడ్, ఉర్లుగొండ లింగమంతుల స్వామి గుట్టలు, పిల్లలమర్రి ఫణిగిరి, మూసి ప్రాజెక్టులను కలిపి సూర్యాపేటను పర్యాటక క్షేత్రంగా మారుస్తానన్నారు.25 వేల మంది యువతీ యువకులకు ఉపాధికల్పనే లక్ష్యంగా డ్రై పోర్ట్ ,ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఐటీ పరిశ్రమను కూడా 3000 ఉద్యోగులకు విస్తరిస్తానని తెలిపారు. డ్రై పోర్ట్ నిర్మాణంతో సూర్యాపేట రూపురేఖలే మారిపోతాయన్నారు.రాబోయే రోజుల్లో పిల్లలమర్రి, ఉర్లుగొండ, లింగమంతులస్వామి గుట్ట, మూసి ప్రాజెక్టల సమూహం తొ సూర్యాపేటను టూరిస్ట్ హబ్‌గా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. మూసీ ప్రాజెక్టలో బోట్ హౌజ్‌ల నిర్మాణంతో మూసీ ప్రాజెక్టుకు నూతన శోభను తెచ్చి పర్యాటకు స్వర్గధామంగా చేస్తానని తెలిపారు.రాబోయే రెండుమూడేండ్లలో మూసీని తాగునీటి ప్రాజెక్టుగా



చేస్తానని హామీ ఇచ్చారు.ఇవన్నీ కాకుండా ఎన్నికలకు ముందు దాదాపుగా 20కి పైగా కులసంఘాలు,పలు వ్యాపారుల యూనియన్ సంఘాల భవన నిర్మాణాలకు ఆయన శంఖుస్థాపనలు చేశారు.మరి వీటన్నింటికి నిధులు మంజూరవుతాయో లేదో వేచి చూడాలి. ప్రధానంగా ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి జీవో తీసుకురావాల్సి ఉంటుంది. అదేవిధంగా వీటికి సమాంతరంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు నిధులు తేవాలి. ఇవన్నీ ఆయనకు సవాల్ కానున్నాయి.

'పంచాయతీ'ల్లో సత్తా చాటేనా?

జనవరి నెలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు జగదీశ్‌రెడ్డికి మరో సవాల్‌గా మారనున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వచ్చే వార్డు సభ్యులు, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడం అంత సులభం కాదు.పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో నియోజకవర్గంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీలుగా 80 శాతానికి పైగా బీఆర్‌ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ హవా కొనసాగుతుండడంతో ఈ స్థానాలను కాపాడుకోవడం కష్టమే.రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో లేకపోవడంతో నియోజకవర్గంలోని కేడర్‌కు వ్యక్తిగతంగా భరోసా ఇచ్చి ఉన్న స్థానాలను పదిలంగా ఉంచుకోవాల్సిన బాధ్యత జగదీశ్‌రెడ్డిపై పడింది.మరి ఈ నేపథ్యంలో అభివృద్ధిపనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు సహకరిస్తుందా...అనుకున్న ప్రకారం నిధులు తేగలరా....ఇచ్చిన హామీలను నెరవేర్చుతారా...రాబోయే పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో నెగ్గుకురాగలరా లాంటి సవాళ్లను జగదీష్ రెడ్డి ఎలా ఎదుర్కొంటారో వేచి చూడాలి.

విద్యార్థులకు కలర్‌బెల్ట్స్, సర్టిఫికెట్లు అందజేత

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లాకేంద్రంలోని వినాయకహౌసింగ్ బోర్డ్‌కాలనీలో శనివారం షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు.షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7 డాన్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు ఈ సందర్భంగా విద్యార్థులకు కలర్‌బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్ముందు మరింత సాధన చేసి బ్లాక్‌బెల్ట్ వరకు చేరుకొని నలుగురికి స్ఫూర్తిగా నిలవాలన్నారు.కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులు వీరే..

నూనె స్నేహశ్రీ,నూనె ఊహనాశ్రీ, నూనె ధ్రువతేజ్,చింతరెడ్డి హవిష్‌రెడ్డి, చింతరెడ్డి ఆశ్రితారెడ్డి లు ఎల్లో బెల్ట్ సాధించారు. అదేవిధంగా అన్నెపర్తి ప్రణవ్ వివస్వాన్ ఆరెంజ్ బెల్ట్ సాధించారు.ఈ సందర్భంగా వినాయక హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు ఐతగాని స్వామిగౌడ్, కార్యదర్శి నూనె రవీందర్‌యాదవ్, నూనెపద్మ, అన్నపర్తి శివాజీశర్మ సౌజన్య, చింతరెడ్డి జయేందర్‌రెడ్డి కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డి పర్యటన

- నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట



శాసన సభ్యులు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం నియోజకవర్గంలో పర్యటించారు.పలు వివాహ వేడుకలకు హాజరైన ఆయన "శతమానం భవతి" అంటూ నూతన వదూవరులను ఆశీర్వదించారు.పట్టణంలోని పలు ఫంక్షన్‌హాళ్లలో జరిగిన వివాహ వేడుకలకు వెళ్లిన సందర్భంగా వేడుకలకు వచ్చిన వధూవరుల బంధువులను ఆయన ఆప్యాయంగా పలకరించి వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా కందుకూరి విష్ణు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డులో ఆదివారం అంబేద్కర్‌నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటీహాలులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు, పెద్దలు అన్ని వర్గాల సమక్షంలో తీర్మానం చేసి నూతన అధ్యక్షుడిగా కందుకూరి విష్ణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కందుకూరి విష్ణు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం కుటుంబసభ్యులకు, పెద్దలకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘాన్ని పార్టీలకతీతంగా బలోపేతం చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు.అందుకు సంఘం సభ్యులు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కందుకూరి నాగార్జున, పెద్దలు కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి సోమన్న, రాములు, సోమయ్య, రమేశ్, శ్రీను,నరేష్,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి దహనసంస్కారాలు నిర్వహించిన తనయ

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతి తండ్రి తన అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకును వారసుడిగా కోరుకుంటారు.కానీ కొడుకు కంటే కూతురు తక్కువేం కాదు అంటూ...కూతురే కొడుకై తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించి తల కొరివి పెట్టిన ఘటన వెంపటి గ్రామంలో చోటు చేసుకుంది.మండలపరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నాటి రజాకాలను గడగడలాడించిన దాయం రాజిరెడ్డి సహచరుడు కొండగడుపుల బిక్షం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు.బిక్షంకు ఆరుగురు కుమార్తెలు కాగా కుమారులు లేకపోవడంతో పెద్దకుమార్తె యల్లమ్మ అన్నీ తానై ఆదివారం దహన సంస్కారాలు నిర్వహించింది. కూతురు దహనసంస్కారం నిర్వహించడంతో గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు.





మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర సివిల్ సప్లై భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్ పార్టీ రెండవ వార్డ్ కౌన్సిలర్ జక్కుల సాంబయ్య నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి గరిడేపల్లి ఎంపీపీ భర్త పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శివలింగం ధ్వజస్తంభ ప్రతిష్ఠ

నవతెలంగాణ-చిలుకూరు

నూతన శివాలయము నిర్మాణము శివలింగ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించుకోవడం జరిగినదని గ్రామ సర్పంచి నలబోలు సుజాత శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో నూతన భక్తులు తెల్లవారుజామునుండే నూతన శివాలయంలో శివలింగం ధ్వజస్తంభం ప్రతిష్ట నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు తెల్లవారుజాము నుండి ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్మాణానికి పసుపు కుంకుమలతో ఘనంగా పూజల నిర్వహించారని తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలో 3000 మందికి అన్నదానం నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా అన్ని పార్టీల నాయకులు గ్రామ పెద్దలు శివాలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని పురాతన వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి ప్రాత కాలంలోనే గోపూజ తో ప్రారంభమయ్యాయి సుప్రభాత సేవ విశ్వక్సేన ఆరాధన విష్ణు సహస్ర నామం గోదా రామానుజ అష్టోత్తరం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని దర్శించుకుని పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుర కొండారెడ్డి ఆచార్యులు నరసింహచార్యులు శ్రీనివాసాచార్యులు సిబ్బంది సీత శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కోట సూర్యప్రకాష్ రావు లక్ష్మి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సన్నిధానంలో స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణం లోని హుజూర్నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఆదివారం సన్నిధానంలో దాతలు వనమా వెంకటేశ్వర్లు, కొల్లు కోటేశ్వరరావు,ధర్మపత్ని సత్యవతి ల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని దాతలు, నిర్వాహకులు స్వాములతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీతారాంసింగ్,గురుస్వామి రంగారావు, పట్టా నాగరాజు, కందిబండ మోహన్ రావు పాల్గొన్నారు.



ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో నేను మిర్యాలగూడ నందు ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా ఆదివారం నూతనంగా ప్రారంభించిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లీ అర్చన రవి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారస్తుల కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మునిసిపల్ చైర్మన్గా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు కార్యక్రమంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు తుమ్మకొమ్మ సంధ్య సత్యంద్ర ప్రసాద్ దారా కల్పనత సాల్మన్ కౌన్సిలర్ కోటా నరసింహారావు భాస్కర్ ఏడ్ల విజయ్ బచ్చల కూరి బాబు కోలపూడి దయాకర్ ఎస్కే జానీ తుమ్మకొమ్మ యోనా జక్కుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షునికి మాతృవియోగం

నవతెలంగాణ-భువనగిరి

రైస్‌మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం మాతృమూర్తి మృతి పసుపునూరి సత్య లక్ష్మి(80) ఆదివారం ఉదయం మృతి చెందారు.హనుమాన్‌వాడ శివారులోని భైరవ శ్మశానవాటికలో అంతక్రియలు నిర్వహించారు.మాజీ జెడ్పీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,టీపీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, పట్టణ కార్యదర్శి మాయకృష్ణ ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ యజమానులు, భువనగిరి పట్టణ వ్యాపారులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా మైనార్టీ నాయకుడు,బీఆర్‌ఎస్ జాయింట్ సెక్రెటరీ షకీల్ అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములతో అయ్యప్పపూజను నిర్వహింప జేసి స్వాములకు అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు.ఆదివారం స్థానిక 20వ వార్డులో అయ్యప్ప మాల ధరించిన సుమారు వందమంది స్వాములకు అన్ని రకాల వంటకాలతో అన్నదాన వితరణ గావించారు.ఈ సందర్భంగా పలువురు మాలధారణ స్వాములు మత మతసామరస్యాన్ని చాటి చెబుతూ అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మైనార్టీ నాయకులు షకీల్ అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు అరిగే శ్రీనివాస్, మతకాల చలపతిరావు, కుంబం నాగరాజు, రామగిరి లక్ష్మణ్, బాలస్వామి, ఉపేందర్, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.



నూతనవధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు వేముల లక్ష్మీఉప్పలయ్య కుమారుని వివాహానికి ఆ పార్టీ జిల్లా నాయకులు, మండలసీనియర్ నాయకులు దుంపల కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంకేపల్లి రఘు,శారాజ్, మహేష్, నరేష్, భిక్షం, సాయిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నేటి నుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణ కేంద్రంలో రోడ్డు వెడల్పు పనుల్లో జరుగుతున్నందున ఈనెల 18 నుండి 21 వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టణ కేంద్రంతో పాటు నిర్నేముల గ్రామ ఫీడర్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ . జే. నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, పట్టణ ప్రజలు అంతరాయాన్ని మన్నించి, అర్థం చేసుకొని సహకరించాలని కోరుతున్నాం.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-రామన్నపేట



గుర్తుతెలియని మృతదేహం మండల కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో 41/5-6 కిలోమీటర్ ట్రాక్‌పై ఆదివారం లభించింది. గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో మృతి చెందినట్లు స్థానిక పోలీస్ అధికారులు తెలిపారు. మృతుడు 45 నుంచి 50 ఏండ్లు ఉంటాయని అధికారులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నల్గొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు రైల్వే ఎస్సై సాలకమ్మ తెలిపారు.

నేటి ఓటమి రేపు గెలుపునకు నాంది

- కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



నేటి ఓటమి రేపటి గెలుపునకు నాంది పలుకుతుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం దామెర బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఓడిపోయినందుకు బాధపడకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థలు పార్లమెంట్ ఎన్నికల్లో మనో ధైర్యంతో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.నేటి ఓటమి రేపటి గెలుపునకు నాందిపలుకుతుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి పది రోజులవుతున్నా ఇప్పటివరకు హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేసేంతవరకు ప్రజల తరపున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, చౌటుప్పల్,నారాయణపురం మండలాల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్,కత్తుల లక్ష్మయ్య, టౌన్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపురం జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేష్‌గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, కొత్త పర్వతాలుయాదవ్,గుండెబోయిన వెంకటేష్‌యాదవ్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘ పటిష్టతకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు కృషి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి





ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు సంఘం పటిష్టతకు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ అధ్యక్షులు కొమ్ముల బాబు కోరారు. ఆదివారం భువనగిరి విశ్రాంత భవనంలో జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంఘ బలోపేతానికి ఉపాధ్యాయులు పటిష్టంగా పని చేయాలని కోరారు.ఈ సందర్భంగా తొంట సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ముందుకు వెళుతుందని తెలిపారు.ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు సమాజ బోధన ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడం జరుగుతుందని ఉద్బోధించారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు రవి వర్ధన్,.దళిత నాయకులు భట్టు రాంచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ దార శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి యాదగిరి మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేష్, జిల్లా కోశాధికారి బొడ్డు కృష్ణ, జిల్లా నాయకులు గంటెపాక స్వామి,నరాల కృష్ణ,జి.కోటేశ్వరి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రమేష్, కనకం శ్రీరాములు, యస్. వేణు, జి పరుశరాములు, ఎర్రబెల్లి నాగమల్లు, చిరుమర్తి యాదయ్య, వి.రమేష్, యమ్ నర్సింహ పాల్గొన్నారు. అనంతరంఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా నాగటి వెంకటేష్, అ సోసియేట్ అధ్యక్షులుగా కనకం శ్రీరాములు, ఉపాధ్యక్షులు గొల్లపూడి కోటేశ్వరి. గంటెపాక స్వామి, మోదుగుపల్లి నర్సింహ, జిల్లా కార్యదర్శులు నరాల కృష్ణ,.బక్కని ఆనంద్, గూడెటి వేణు, పానుగంటి రాణి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు సూరారం సత్యం.భాషపాక జనార్ధన్.వస్కుల రమేష్,జిల్లా కోశాధికారి వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు.



అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌను

అధైర్య పడవద్దు.. అండగా ఉంటానని ఆలేరు ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండలకేంద్రంలో ఎత్తరి దుర్గయ్య,గండికోట నర్సింహులు ఇటీవల ప్రమాదానికి గురికాగా ఆదివారం బాధితులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మహిళల అభినందనలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణం బీర్ల నివాసంలో ఆదివారం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మూడవ వార్డు కాంగ్రెస్ నాయకులు బూడిద శ్రీను, బూడిద నాగరాజుల ఆధ్వర్యంలో మహిళా సంఘాల లీడర్లు, మహిళలు ఎమ్మెల్యేగా గెలిచినందుకు, ప్రభుత్వ విప్ గా నియామకం పొందినందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆయన సతీమణి బీర్ల అనితలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట విద్యా కమిటీ అంగన్వాడీ మాజీ చైర్మన్ బూడిద లక్ష్మి, బూడిద హేమలత, పాపట్ల కమలమ్మ, బూడిద రాధా, బూడిద ఐలమ్మ, బూడిద కమలమ్మ, బూడిద కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కుంభంను కలిసిన డాక్టర్ నగేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్, కుడుదుల నగేష్ ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకొని ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయనకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. మిఠాయిలు తినిపించారు. పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం దిశగా యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదివారం ఆయన నివాసం వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి, న్యాయ వాదులు డప్పు వీరస్వామి, రవి, కాంగ్రెస్ కౌన్సిలర్ గుత్తా సమంతారెడ్డి, చాగంటి కృష్ణ, బీమగాని ప్రభు, పలువురు కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు.

గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా రావుల వెంకటయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బీసా కృష్ణమూర్తిగౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వారిని ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ గ్రామపంచాయతీ కార్మికుడు మడుగుల మల్లేష్ (55) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కార్మికుడు మృతి సంఘటన తెలుసుకొని పంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చనిపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తానని చెప్పి సంవత్సర కాలం నుండి కార్మికుల ఇన్సూరెన్స్ అందించలేదన్నారు.అంతేకాకుండా నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అందరికి ఇన్సూరెన్స్ చేయించాలని కార్మికుడి దహన సంస్కారాలకు రూ.10 వేలనుండి రూ.20 వేల దాకా పెంచాలన్నారు.5 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్టయాదమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల భిక్షం, గడ్డం ఈశ్వరయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిద్ధంకి యాదగిరి, రాములు,నాంపల్లిభాస్కర్, మందయాదగిరి, మండల అధ్యక్షుడు బాలయ్య, నర్సమ్మ, పల్లవి, సుధాకర్, రవి, యాదగిరి, స్వామి, బాలరాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారాన్ని ప్రజా చైతన్య పోరాటం



నవతెలంగాణ-ఆలేరుటౌను

సమస్యల పరిష్కారం కోసం ప్రజా చైతన్య పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు.ఆలేరు పట్టణంలో ఆదివారం ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.గొట్టిపాముల శ్రీనివాసరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తూ, డిసెంబర్ 26 న పార్టీ వ్యవస్థాపక దినాన్ని ఘనంగా జరపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జనవరి 1న ఆరుట్ల కమలాదేవి వర్ధంతి నిర్వహిస్తామన్నారు.2024 పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరణ చేయాలని, ప్రజల కొరకు ప్రజల మధ్య కమ్యూనిస్టు పార్టీ పోరాటాల నడపాలని సూచించారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి మాటూరి జానమ్మ, గిరిబోయినస్వామి, నల్ల అందాలు, అలిమాభేగం, జంగ సరళ, దబ్బాక కిష్టయ్య.బొడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో ఐలయ్య స్వగృహంలో శాలువాతో పూలమాలతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలన్నారు.పార్టీ కార్యకర్తలకు నాయకులు అండగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలలో రాహుల్‌గాంధీ ప్రధాని చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాసుఆదినారాయణ జిల్లా ప్రధానకార్యదర్శి నుచ్చునాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, ఎరుకల రాజు, బాల్ ద ఐలయ్య, గంగాదేవి రవి, శెట్టి యాదగిరి కోట రవి లు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఆదివారం ఎస్సార్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో సంస్థ వార్షికోత్సవం పురస్కరించుకొని టాలెంట్ టెస్ట్ పరీక్షలు, క్యారం, చెస్ పోటీలు నిర్వహించారు. యువత మేధస్సు కొరకు బజరంగ్ యూత్ దాదాపు ఏడేండ్లుగా క్రీడారంగాలో, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సీసా శివకుమార్, అధ్యక్షుడు భరిగే వెంకటేష్, లక్కాకుల సంతోష్, క్రిమాన్ ఐలి శివకుమార్, తోట సతీష్ కుమార్, వినయ్, మోరిగాడి వంశీ, భాను, శరత్ కుమార్, సిద్ధ గొని శ్రావణ్ కుమార్, చంద్రగిరి శివ,సందీప్ , మంగ రాకేష్ భజన యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో జూకంటి అండాలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి రాపోలు లక్ష్మారెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మోటే బాల మల్లేశం ,కాలే నరసింహులు ,సీతాల వీరయ్య గౌర బక్కయ్య, భూపతి యాదగిరి, జూకంటి వీరయ్య, బొమ్మగాని నర్సింహులు, జూకంటిరాములు, కళ్యాణ్, సత్యం, సిద్దులు, విజయ్, శ్రీను,తిరుపతి, రాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్‌చిస్తీ వివాహ వేడుక

నవతెలంగాణ-భువనగిరి



యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తి వివాహం శనివారం సాయంత్రం ఓఆర్ ప్యాలెస్ బండ్లగూడలో జరిగింది.పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తలు వధూవరులను శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు నాంపల్లి ఎమ్మెల్యే మజీద్‌హుస్సేన్, భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఖాజా ఫక్రుద్దీన్,ప్రముఖ భువనగిరి వ్యాపారవేత్త క్రిస్టల్ గార్డెన్ అధిపతి మజీద్ బాబా జిల్లా కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సాజిద్, మజర్, ఎండి ఫరూక్ ఖాద్రీ,ఈనాడు పత్రికా విలేకరులు ఎండి అహ్మద్,ఎండి సాజిద్, ఎండి మాజార్,రమేష్,ఎండి షఫీ ఉద్దీన్,ఎండి లయిక్ అహ్మద్, ఎండి కౌసర్,ఎండి బారి,మొహమ్మద్ అతహర్ శుభాకాంక్షలు తెలియజేసి వధూవరులను ఆశీర్వదించారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాంగో హార్డ్వేర్ స్టీల్ మరియు సిమెంట్ షాపును చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి కస్టమర్లకు జవాబుదారీగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మ్యాంగో హార్డ్వేర్ షాపు నిర్వాహకులు ఎర్రగుంట సర్వయ్య, శంకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తుల శ్రీహరి, ఎర్రగుంట నర్సింహ, మల్కాపురం మాజీ ఎంపీటీసీ మల్కాపురంనర్సింహ, నాయకులు నందగిరి భీమయ్య, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర శంకర్, కొయ్యడ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రభుత్వ విప్‌గా నియమకమైన ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను తెలంగాణ ఖోఖో ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం క్రీడారంగానికి తమ వంతు కృషి చేయాలని, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధీరవత్ నరేందర్‌నాయక్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం కేజెఎస్‌గార్డెన్‌లో అయ్యప్ప స్వామి చిప్ప ప్రభాకర్ మాల ధారణ చేసి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం పురస్కరించుకొని నరికేల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆనందోత్సవాల మధ్య నృత్యం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేరళ నుండి వచ్చిన అయ్యప్పలు , అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప స్వాములు శివ స్వాములు , మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కల్తీ పాలు తయారు చేసిన వ్యక్తులు అరెస్ట్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భూదాన్ పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్న వలిగొండ పాండు అనే వ్యక్తిని భువనగిరి ఎస్ఓటి పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 150 లీటర్ల కల్తీ పాలు, 2లిటర్స్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 8 డోలోఫర్ స్కిమ్డ్ మిల్క్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామం లో కల్తీ పాల వ్యాపారం చేస్తున్న అస్గర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్ ఓ టి భువనగిరి పోలీస్, అతని వద్ద 200 లీటర్స్ కల్తీ పాలు,100 ఎం ఐ ఐ హైడ్రోజన్ పెరాక్సైడ్, 3 డోలోఫర్ స్కిమ్డ్ మిల్క్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రంగనాయక ఆలయంలో ధనుర్మాస ఉత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం పురస్కరించుకొని శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాథ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి శేషగిరి, మంగళగిరి వరదరాజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు దీపారాధన చేశారు. భక్తి గీతాలు ఆలపించారు. ప్రత్యేక పూజలకు పూజలలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు హాజరయ్యారు. గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మొర్తాల గోపిరెడ్డి, అయ్యప్ప, శివ స్వాములు ఎలుగల చంద్రమౌళి, పాశి కంటి శ్రీనివాస్, యేలుగల కుమారస్వామి , పత్తి సతీష్, ద్వారపు రమణ, నంద గంగేష్, భక్తులు బెల్దే హనుమంతు, పాషకంటి కృష్ణ, సముద్రాల శ్రీధర్ మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలునాయక్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు ఆదివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, చింతపల్లి సిపిఐ మండల కార్యదర్శి పాలే వెంకటయ్య, పీకే మల్లెపల్లి గ్రామ శాఖ కార్యదర్శి, ఇతపాక సైదులు, సహాయ కార్యదర్శి గనిపల్లి జితేందర్, వింజమూరి శ్రీకృష్ణ, మిడిదోడి వెంకటయ్య, గనిపల్లి రాములు, మిడిదోడి రామకృష్ణ, ఇతపాక అబ్బయ్య సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

నివాళులర్పించిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి తండ్రి మృతి చెందడంతో.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నాగేష్, అవిశెట్టి శంకరయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, సీపీఐ నాయకులు బొడిగే శ్రవణ్ కుమార్, జిల్లా సత్యం ఎంఎస్ఎఫ్ నాయకుడు చేకూరి గణేష్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, మహేందర్ రెడ్డి ,గంగపురం లింగస్వామి, రుద్రారం రఘు, రవీందర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీల అమలుచేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మిక హక్కుల రక్షణకు, సంక్షేమ పథకాల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. ఆదివారం సీఐటీయూ నలగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులు సమ్మెలు చేసిన సందర్భంలో నియంతృత్వంగా అణిచివేసిందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి చమర గీతం పాడిన ప్రజానీకానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, మంత్రి వర్గానికి సిఐటియు అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మిక హక్కుల రక్షణ, సంక్షేమ పథకాల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హమాలీలకు, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, మిషన్ భగీరథ, వీఓఏ తదితర స్కీముల కార్మికులను, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గౌరవ వేతనం, పారితోషకాల విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం నిర్ణయించాలని, వివిధ రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, 50 సంవత్సరాల నుండి కార్మికులకు 6000 పెన్షన్ తదితర సౌకర్యాల కల్పన చేపట్టాలని కోరారు. ఉచిత బస్సు పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ను పునరుద్ధరించి కాపాడాలని మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ డిసెంబర్ 20న చేపట్టిన ఒకరోజు సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సమ్మెకు ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీ కార్ మల్లేష్, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కానుగు లింగస్వామి, మల్లు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తైక్వాండో విద్యార్థులకు బెల్టుల ప్రదానం

నవతెలంగాణ-చండూరు

స్థానిక జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో ఆదివారం తైక్వాండో బెస్ట్ బెల్టుల ప్రదాన కార్యక్రమం చీఫ్ ఎగ్జామినర్స్‌గా జిల్లా తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శి చింత అనిల్ కుమార్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, డాక్టర్ నాగిళ్ళ నరసింహులు బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో గెలిచి, తల్లిదండ్రులకు, సొంత ఊరుకు పేరు తీసుకురావాలని కోరారు.ఎల్లో బెల్ట్ పొందిన విద్యార్థులు, గౌతమ్ తేజ్, పద్మభూషణ్, మనోజ్ కుమార్, గ్రీన్ బెల్ట్, జయ ప్రకాష్, సాయి చరణ్, సాత్విక్, రెడ్ బెల్ట్ సీజన్ వెంకట సాయి, గౌతమ్, రేయాన్, రెడ్ వన్ అన్వి సహస్ర, వర్తిక్ రెడ్డి, బ్లూ బెల్ట్ మణికంఠ, అభినవ్, వర్షిని, మేఘన రోహిత్ రెడ్డి పొందినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఐతరాజు మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం



నవతెలంగాణ-చింతపల్లి

కరెంటు తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ లోని గడ్డి దగ్ధం అయిన సంఘటన ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు వద్ద రెండు స్తంభాల మధ్య ఉన్న కరెంటు తీగలు కిందికి ఉండడంతో అట్టి కరెంటు తీగలు తగిలి ట్రాక్టర్ లోని గడ్డి మొత్తం ఖాళీ బూడిద అయింది . బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి వెంకటయ్య తన పశువుల కొరకు చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన అనంతుల పవన్ అనే రైతు వద్ద 20వేల రూపాయలు చెల్లించి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి ప్రయాణమై గడ్డి మొత్తం ట్రాక్టర్లో నింపుకొని తన స్వగ్రామమైన మాడుగులకు వెళుతుండగా కుర్మేడు గేటు వద్ద తక్కువ ఎత్తులో ఉన్న వైర్లు తగలడంతో గడ్డి పూర్తిగా దగ్ధమైందని బాధితుడు కొత్తపల్లి వెంకటయ్య తెలిపారు. అక్కడే టీ కొట్టులో టీ తాగుతున్న గొల్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ అనంతల పెద్ద జంగయ్య గౌడ్, కేతావత్ కిషన్ నాయక్ గడ్డిలో మంటలు చెలరేగడంతో ట్రాక్టర్ నడుపుతున్న మరియు ట్రాక్టర్ ప్రమాదంలో ఉందని తెలుసుకొని మంటలు ఆపే ప్రయత్నం చేశారు. మంటలు ఆగపోవడంతో చుట్టుపక్కల స్థానికులు నీళ్ల బకెట్లతో నీటి పంపులతో మంటలను పూర్తిగా ఆపి విలువైన ట్రాక్టర్ను ప్రమాదం నుంచి కాపాడారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం: అనంతుల పవన్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇంత విలువైన గడ్డి దగ్ధమైందని కరెంటు స్తంభాలకు మధ్య తీగలు తీగలు కిందికి ఉండడంతో ఎంతో జాగ్రత్త వహించినప్పటికీ ఈదురుగాలి రావడంతో రెండు కరెంటు వైర్లు తగిలి మంటలు రావడంతోగడ్డి దగ్ధమైందని, ఈ కారణానికి పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండలంలోని ప్రశాంత పురి తండాలో లంబాడి హక్కుల సాధనలో భాగంగా మాట్లాడుతూ వెనకబడ్డ గిరిజన ప్రాంతం అయినా దేవరకొండ లంబాడీ తల్లుల యొక్క బిడ్డలను సాధ లేక ఆడ పిల్లలను అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. యువతీ యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు వున్నారు వారు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనం సాగిస్తున్నారు. అట్టి కష్టాల నుంచి బయటపడాలంటే నిష్ కల్మషం లేని గిరిజన బిడ్డ అయినా నేనావత్ బాలునాయక్ కు గిరిజన మినిస్ట్రీ ఇచ్చి ఈ వెనకబడ్డ గిరిజన ప్రాంతాన్ని ఐటీడీఏ ఇచ్చి అభివృద్ధి చెందుతుందని వారన్నారు. సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగి ప్యానల్ స్పీకర్ గా ఎదిగిన బాలు నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గోవర్ధన్ నాయక్, కిషన్ నాయక్ తదితరులున్నారు.

ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-పెదవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పాల్తి తండ గ్రామపంచాయతీకి చెందిన గల పాల్తి కవిత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలో కడసారి చూపు చూసేందుకు వచ్చిన బంధు మిత్రులకు పులిచర్ల ఆడబిడ్డ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, యస్ యస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంకణాల నివేదిత రెడ్డి దాదాపు 200 మందికి తన ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, మరియు అంగోత్ సేవ నాయక్, దేగావత్ జగన్ నాయక్, పాల్తి రాజారావు పాల్తి వస్త్రం, పాల్తి సక్రు నాయక్, దత్తు నాయక్, మంగ్త నాయక్, గంగ మరియు బంధువులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని నేతాపురం గ్రామంలో క్రొత్తగా నిర్మించబోయే గంగమ్మ గుడి శంకుస్థాపన కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ఆ గుడి నిర్మాణానికి యాభై వేల రూపాయలు విరాళంఅందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని అన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో వుండాలని ఆయన కోరారు. నియోజకవర్గం లో అసలు దేవాలయం లేని ఊరు వుంటే ఆ ఊరికి ఎంతోకొంత నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో వుంటానని, పలు సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నేతాపురం సర్పంచ్ కుమారి బాసిరెడ్డి వెంకటరెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు దుర్గారెడ్డి, గురునాథం, మాజీ ఉప సర్పంచ్ పెద్దబోయిన వెంకటేశ్వర్లు, కట్టెబోయిన వెంకటేశ్వర్లు, బొలిగోర్ల అంజయ్య, జానపాటి శ్రీను, పెద్దగొల్ల సైదయ్య, పాల్వాయి నాగేశ్వరరావు, పెద్దబోయిన రవి, మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు నయీమ్ పాష, నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ, అబ్దుల్ కరీం, గాలి నరేందర్ రెడ్డి, యాదయ్య, బ్రహ్మచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్‌కు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-నల్గొండటౌన్,ఆలేరుటౌన్




నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి సహకార రంగంలో చేసిన కృషికి ఉత్తమ అవార్డు లభించింది. సహకార రంగంలో ఉత్తమ సేవలను అందించిన అధ్యక్షులకు నామినేషన్ తీసుకోగా అందులో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డికి భారతదేశంలో సహకార బ్యాంకులలో రైతాంగానికి అందించిన ఉత్తమ సేవలకు ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ద్వారా ఉత్తమ అధ్యక్షునిగా ఎంపిక చేసి వచ్చే నెల జనవరి 29వ తేదీన న్యూఢిల్లీలో ఉత్తమ అధ్యక్ష అవార్డును అందజేస్తారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరించిన బ్యాంకు వైస్ చైర్మన్ ఎసీ రెడ్డి దయాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులకు నల్లగొండ జిల్లా రైతాంగానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులకు బ్యాంకు సిబ్బందికి తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.



బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ

వెనకబడిన గిరిజన ప్రాంత దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతం దేవరకొండలో లంబాడీ తల్లుల కు పుట్టిన ఆడ పిల్లలను సాకలేక అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. యువతీ, యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనాన్ని గడుపుతూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. అట్టి కష్టాల నుంచి బయటపడాలంటే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. భారీ మెజారిటీతో రెండవ సారి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారికి గిరిజన మంత్రి శాఖ ఇచ్చి వెనకబడ్డ గిరిజన ప్రాంతాన్ని ఐటిడిఏ ఇచ్చి అభివృద్ధి పథంలో నడిచేలా నూతన ప్రభుత్వం లో అవకాశం కల్పించాలని లంబాడీల ఐక్యవేదిక తరుపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలకృష్ణ నాయక్ ,జిల్లా ఇంచార్జి కొర్ర నాగరాజు నాయక్ , తిరుపతి నాయక్, శుభాష్ నాయక్,కేతావత్ శేఖర్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజగోపాల్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వీరేశంను కలిసిన తొలి వెలుగు రఘు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన వేముల వీరేశమును హైదరాబాదులో ఆదివారం జర్నలిస్టు మన తొలివెలుగు రఘు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు జిల్లాలో మంత్రి పర్యటన

- తొలిసారి రాకతో భారీ స్వాగత ఏర్పాటు చేస్తున్న పార్టీ శ్రేణులు
- 11 గంటలకు ప్రజాప్రతినిధులతో సమావేశం
- రెండు గంటలకు కలెక్టరేట్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా జిల్లా కేంద్రానికి వస్తున్నాడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10:30 గంటలకు మర్రిగూడ బైపాస్ నుండి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ నుండి నల్గొండకు రోడ్డు మార్గాన బయలుదేరుతారు. 11 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. మొదటగా ప్రజలతో కలిసిన అనంతరం ప్రజా ప్రతినిధులతో సమావేశం అవుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం అవుతారు. గత యేడాదిగా కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోళ్ల తీరు.. భవిష్యత్ లో అనుసరించాల్సిన విధానం. జిల్లాలోని మున్సిపాలిటీలలో తాగునీటి కల్పన, నిరంతర విద్యుత్ సరఫరాలో ఎదరవుతున్న సమస్యలు ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ తోపాటు ఇతర విభాగాల అధికారులతో రివ్యూ సమావేశంలో పాల్గొంటారు.

ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పట్టణ కార్యదర్శి ఎండి. సలీం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించి డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్రూమ్ ఇల్లు స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో 2017లో 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా గత ప్రభుత్వం వదిలి వేసిందని అన్నారు. నిర్మాణం పూర్తయిన మంచినీరు, విద్యుత్తు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ స్వాధీనపరచలేదని అన్నారు. కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తిచేసి డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో వేలాదిమంది ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్న పేదలను గుర్తించి ప్రభుత్వం కొనుగోలు చేసి మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇంటి స్థలం ఇస్తూ పేదలందరికీ ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, మైల యాదయ్య మధుసూదన్ రెడ్డి, అరుణ, లింగమ్మ, మారగొని నగేష్, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-దేవరకొండ

కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో విద్యుత్ కార్మిక సంఘం 1104 యూనియన్ ఆధ్వర్యంలో బాలు నాయక్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, ముక్క మాల వెంకటయ్య గౌడ్ ,నాయిని మాధవరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, యునూస్, నేతాల శ్రీనివాసులు, కోరా రామ్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | డిసెంబర్ 18, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్తలు



నవతెలంగాణ-చింతపల్లి

ఆదివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను కురుమేడు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని దేవరకొండ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయి అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని అన్నారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ను గజమాలవేసి శాల్వాతో సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ యువజన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు తలితరులు ఉన్నారు.

పరమత సహనం పాటిస్తూ అభివృద్ధికి పాటుపడాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ దేశ సమగ్ర, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పాటు పడాలని డాక్టర్ ఆదర్శ కుమార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి చెందిన ఎం.డి జునేద్ ప్రతి ఏటా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేసేవారన్నారు. ఈ క్రమంలో అతను ఇటీవల భౌతికంగా దూరమైనప్పటికి ఆదివారం జునేద్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆదివారం పురం వెంకట్, గయాస్, చంటి, నాగేందర్ ఇతరులతో కలిసి స్థానిక ఎం.ఎన్ ఫంక్షన్ హాల్లో సుమారు 300 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదర్శ్ కుమార్ మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వ జీవన విధానాలకు నిలయమైన దేశంలో ఈ సంస్కృతిని కాపాడాలని కోరారు. కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమాన్, నఆమీర్, మునీర్,అక్బర్, గౌస్, ఇమ్రాన్ తదితరులున్నారు.

జిల్లా కలెక్టర్‌కు పదోన్నతి

- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమించిన ప్రభుత్వం
- పాలనలో తనదైన ముద్ర వేసిన కర్ణన్
- నల్లగొండ తదుపరి కలెక్టర్ ఎవరో..?



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 11మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం కలిగించింది. అందులో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కూడా ఉన్నారు. ప్రభుత్వం కలెక్టర్ కర్ణన్‌ను నల్లగొండ జిల్లా నుండి బదిలీ చేస్తూ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమిస్తూ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆర్వీ కర్ణన్ గత జులై 26న నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చి అప్పటి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నుండి బాధ్యతలను స్వీకరించారు. సుమారు 5 నెలల కాలంలోనే జిల్లా పాలనాధికారిగా పాలనాపరంగా తనదైన ముద్రవేశారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వైద్య, ఆరోగ్యశాఖపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్య సిబ్బందిని హడలెత్తించారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును తిరుగుతూ మూసి ఉన్న గదుల తాళాలు తెరిపించడంతోపాటు రోగులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల పంపిణీ గూర్చి వైద్యులపై ప్రశ్నల వర్షం కురిపించగా వారంతా హవాక్కయ్యారు. అంతేకాకుండా జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహించడంతో పాటు అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. అంతేకాకుండా ప్రజావాణిపై తనదైన మార్క్ చూపించారు. మునుపెన్నడు ఏ కలెక్టర్ చేయని విధంగా ప్రజావాణిని నిర్వహించారు. జిల్లా అధికారులు అంతా ప్రజావాణికి హాజరయ్యే విధంగా ఆదేశాలు జారీ చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకున్నారు. అధికారులంతా ఒకే చోట ఉండడంతో ప్రజావాణికి వచ్చిన ప్రజలు సైతం కలెక్టర్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్ పాత్ర అభినందనీయం..

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో అభ్యర్థుల జయాపజయాలు పక్కన పెడితే జిల్లా కలెక్టర్ కర్ణన్ ఎన్నికల నిర్వహణలో సఫలమయ్యారు. రాత్రిఅనక, పగలనక శ్రమించిన తీరు అభినందనీయం. జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూనే మూడు పర్యాయాలు పత్రిక విలేఖలతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాలను కిందిస్థాయి సిబ్బంది వరకు చేరవేయడంలో పగడ్బందీ చర్యలు తీసుకున్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎస్పీ అపూర్వరావు సహకారం అందించారు. ఫలితంగా ఎన్నికలలో కీలక ఘట్టమైన పోలింగ్ ప్రశాంతంగా ముగించగా.. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించారు. వచ్చిన అనతి కాలంలోనే కలెక్టర్ కర్ణన్ జిల్లా ప్రజల మన్ననలు పొందారు. పాలనాపరంగా జిల్లాపై తనదైన ముద్ర వేశారు.

కొత్త కలెక్టర్ ఎవరు..?

జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా ఎవరిని నియమించలేదు. కొత్త కలెక్టర్‌ను నియమిస్తారా.. లేదా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తారా అనేది వేచి చూడాలి.

మేం పాలకులం కాదు.. ప్రజా సేవకులం

- ఇందిరమ్మ రాజ్యంలో సహనమే మాకు ఆయుధం
- తిన్న లక్ష కోట్లు కక్కిస్తాం.. ప్రజలకు పంచుతాం
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

పేదవాడి కలలను సాకారం చేసే విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత ప్రజా ప్రభుత్వాని దేనని తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీనీ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మేము పాలకులం కాదని, ప్రజల సేవకులమని చెప్పారు. సేవ చేయడానికి వచ్చాం.. కన్నీళ్లు తుడుస్తామన్నారు. పదేళ్లలో చుట్టూ ముల్లకంచ ఏర్పాటు చేసుకొని పంజరంలో ఉన్న మీకు ప్రజల కష్టసుఖాలు కనబడలేవన్నారు. మీరు ఏర్పాటు చేసిన ముళ్లకంచల అడ్డుగోడలను బద్దలు కొట్టి ప్రజలకు స్వేచ్ఛనిచ్చామన్నారు.అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ఈ నెల 28న మరో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నామన్నారు. అమలు చేస్తున్న గ్యారెంటీలను జీర్ణించుకోలేని బీఆర్ఎస్ అచ్చోసిన ఆంబోతుల రంకె లేస్తుందని వారి ముక్కుకు తాడుగట్టి గుంజకు కట్టేస్తామన్నారు. ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని, రంకెలు వేసినంత మాత్రాన మేము సహనాన్ని కోల్పోమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మాకు సహనమే పెద్ద ఆయుధమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మాదక ద్రవ్యాలను ఐపీఎస్ అధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అరికట్టే పనిలో ప్రభుత్వం ఉందన్నారు. ఎవరిపై కక్ష సాధింపు చర్యలు ఉండమన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చిందని ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిందని విమర్శించారు. మన గ్యారెంటీ లపై ప్రశ్నిస్తున్న వారు వారిచ్చిన గ్యారెంటీనకు ఎక్కడి నుంచి నిధులు తెచ్చారు అక్కడి నుంచే నిధులు వస్తాయని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో అక్రమంగా కొల్లగొట్టిన ప్రజల సొమ్ము లక్ష కోట్లను కక్కిస్తాం.. అది ప్రజలకు పంచుతామన్నారు. ధరణి పేరుతో పదివేల ఎకరాలను సామాన్య ప్రజల భూములను వాటిని ఇందిరమ్మ రాజ్యంలో పంచి పెడతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు వారి కాలుకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీస్తానని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ కన్వీనర్ గా మెయిన్ రోడ్డు దుకాణదారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని, ఎవరికీ ఇబ్బంది లేకుండా దుకాణదారులే తమ దుకాణాల ముందు సరిచేసుకునే అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. నేను ఏనాడు వ్యాపారస్తుల జోలికి రాలేదని, వారిని ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో తనపై అసత్య ఆరోపణలు చేసిన పట్టించుకోకుండా తనకు మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేశారు. ప్రముఖ వైద్యుడు రాపోలు రఘునందన్ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశమును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, చామల శ్రీనివాస్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, పూజర్ల శంభయ్యా , ఎంపీపీలు బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, శేఖర్, మాజీ జెడ్పిటిసిలు మాధ యాదగిరి, సుంకర బోయిన నరసింహ, గాజుల సుకన్య పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతి పట్ల ప్రముఖుల సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్‌యూటీఎఫ్ నాయకులు బచుపల్లి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందగా.. ఆయన మృతి పట్ల సీపీఐ(ఎం), టీఎస్ యుటిఎఫ్, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రావు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా సమాజంలోని ప్రజల్ని చైతన్య పరచడం కోసం చదువు వెలుగు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారనీ పేర్కొన్నారు. శ్రీనివాసరావు కుటుంబం కమ్యూనిస్టు భావాజాలంతో ప్రజలకు నిరంతరం అండదండగా ఉండి ప్రజలను చైతన్య పరిచే వారన్నారు. ఆదర్శ భావాలు కలిగిన శ్రీనివాసరావు మృతి టీఎస్ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఆ లోటును పూడ్చడానికి శ్రీనివాసరావు ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి తోటి ఉపాధ్యాయులు వామపక్ష కార్యకర్తలు అందరూ కృషి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకన్న, బొజ్జ చిన్న వెంకులు, యుటిఎఫ్ మాజీ జిల్లా నాయకులు యానాల కృష్ణారెడ్డి, కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, వంటపాక వెంకటేశ్వర్లు, లకపాక రాజు, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల త జేశ్వర్ నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీనివాసరావు మృతికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సంతాపం వ్యక్తం చేశారు ఆదివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కోదాడ ఎంపీపీపై అవిశ్వాసం

- ప్రస్తుతం కాంగ్రెస్ తరపున నలుగురు ఎంపీటీసీలు
- మరో ఇద్దరు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం
- ఎంపీపీని పదవి నుండి దించడం కోసం పావులు కదుపుతున్న నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంపీపీ నీ పదవి నుండి దించడం కోసం నాయకులు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఎంపీటీసీలతో ఆయా నాయకులు టచ్ లో ఉన్నట్లు సర్వత్ర మండలంలో చర్చ జోరుగా జరుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ ప్రజాప్రతి నిధుల కు కొండంత బలం చేకురినట్లు అయింది. ఇన్ని రోజులు తాము అధికారంలోకి లేకపోవడంతో ఏం చేయలేని పరిస్థితి ఆ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులది. దీంతో గత కొన్ని రోజులుగా ఎంపీటీసీలు కొందరు కోదాడ ఎంపీపీ పై అసహనంగా ఉన్నారు. సమయం కోసం వేచి చూస్తున్నా వాళ్ళకి సరైన అవకాశం దొరికినట్లు అయింది. దీంతో ఎంపీపి పై అవిశ్వాసం పెట్టేందుకు ఎంపీటీసీలు ఏకమవుతున్నట్లు సమాచారం. మండలంలో ఎంపిటిసిలు 11 మంది ఉండగా అందులో ఇద్దరు మరణించారు. ప్రస్తుతం ఉన్న 9 మందిలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడం... వారి తోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మరో ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తరపున నలుగురు ఎంపీటీసీలు అయ్యారు... ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ తరఫున 5గురు ఎంపీటీసీలు మాత్రమే ఉన్నారు. వీరిలో మరో ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుస్తుంది. ఇప్పటికే నాయకులు వారితో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఇద్దరు పార్టీలో చేరిన అనంతరం అవిశ్వాసానికి పెట్టే అవకాశం ఉందని ఇప్పటికే కావలసిన పత్రాలను రెడీ చేసి ఎంపీటీసీలతో సంతకాలు కూడా తీసుకున్నట్లు సమాచారం త్వరలోనే అవిశ్వాసం పై అధికారుల ను కలుస్తున్నట్లు జోరుగా చర్చ జరుగుతుంది... ఏది ఏమైనా గానీ ఎంపీపీని దించడం ఖాయం అని పలువురు ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. ఏమవుతుందో వేచి చూడాలి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐతో కలిసి కాంగ్రెస్ పోటీ

నవతెలంగాణ-దేవరకొండ

రానున్న స్థానిక ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గం లో మిత్రపక్షమైన సీపీఐ తో కలిసి పోటీ చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచిన నేనావత్ బాలునాయక్ ను సిపిఐ దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహా రెడ్డి పూలమాల చాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన సిపిఐ నాయకులకి ,కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమానంగా ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని, ఇద్దరినీ రెండు కళ్ళలాగా చూసుకుంటానని ,సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా దేవరకొండ నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టు అయినా ఎస్ఎల్‌బిసి శ్రీశైలం సొరంగ మార్గాన్ని పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గం ప్రజలకి సాగు, త్రాగునీరు అందించడానికి కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షమైన సిపిఐ ని కలుపుకొని ముందుకెళ్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తామని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ అంజయ నాయక్,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ వత్య దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాస్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, రామ్ సింగ్, బొడ్డుపల్లి వెంకటరమణ, తూము బుచ్చిరెడి, వలమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

- కుటుంబానికి రూ.5వేలు సాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని గోపాలపురం గ్రామంలో కొండేటి వెంకటయ్య-పార్వతమ్మ లకు ఇద్దరు కూతుళ్ల మనీషా, అనూష వీరిది నిరుపేద కుటుంబం ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదగాతంతో ఇల్లు పూర్తిగా కాలిపోయిన ఘటన విధితమే కన్నేకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మారేపల్లి లక్ష్మిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వారితోపాటు తిరుమలగిరి,సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు నయీమ్ పాష, షేక్ ముస్తాఫ, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి, మొయిన్ పాషా మరియు కన్నేకల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్వేశిపురం వరకు పాదయాత్ర



నవతెలంగాణ-నల్గొండ టౌన్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యనమళ్ల అనిల్ అన్నారు.నల్గొండ నుంచి భారీ మెజార్టీతో గెలుపొంది కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్, మాల మాహానాడు ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణంలోని డీఈఓ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి కనగల్ మండలం దర్వేశ్పురం రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందితే నల్గొండ నుంచి ధర్వేశిపురం వరకు పాదయాత్ర చేపట్టి 108 కొబ్బరికాయలు కొడతానని అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. తన కోరిక నెరవేరడంతో అమ్మవారికి మొక్కు చెల్లించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో పాటు నల్లగొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రి పదవి చేపట్టడంతో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచి మధు సుధన్, తల్లమల్ల యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి లింగమయ్య, అవుర్ రవీందర్, నాయకులు మేకల రమేష్, బత్తుల సైదులు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు బూర్గు సైదులు, తల్లమల్ల జనార్దన్ , భూతం అర్జున్, రెడ్డిమళ్ల రవి, బూరుగు వెంకటయ్య, అనుమల పూరి నాగరాజు, అనుమలపూరి సైదులు, మేకల నగేస్, ఏశమల్ల శంకర్, భత్తుల అనిల్, తల్లమల్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. నల్గొండ నుంచి ధర్వేశిపురం వరకు పాదయాత్ర చేపట్టిన సందర్భంగా చెన్నారం సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్ వారికి చెన్నారం వద్ద ఘనంగా స్వాగతం పలికారు.

ఆశయ నిబద్ధతతో పనిచేస్తాం



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

కమ్యూనిస్టులమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) నుండి 19 స్థానాల్లో పోటీ చేయడం జరిగింది.ఆశించిన స్థాయిలో ఓట్లు పడకపోయినప్పటికీ ప్రజా తీర్పును గౌరవిస్తూ మా పోరాటాలు, ఇదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రభుత్వ హామీల అమలు కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తామన్నారు.కమ్యూనిస్టులు నిబద్ధతతో,ఉన్నతమైన ఆశయంతో పని చేస్తారన్నారు.ఎన్నికల్లో వచ్చిన ఓట్ల ఆధారంగా పార్టీ కార్యకర్తలు నిరుత్సాహానికి గురవకుండా ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల్లో ఉంటూ పని చేస్తూ ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.తాత్కాలికంగా కమ్యూనిస్టులకు ఓట్లు పడకపోయినప్పటికీ భవిష్యత్తులో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజల కోసం ఉన్నతమైన విలువలతో,ఆశయాలతో నిబద్ధతగా పనిచేసే కమ్యూనిస్టులను తప్పనిసరిగా గుర్తిస్తారని తెలిపారు. మాడుగులపల్లి మండలంలో ఉన్నటువంటి సమస్యల పైన మండల కమిటీ సభ్యులు, అన్ని శాఖల పార్టీ సభ్యులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో గత ఎన్నికల్లో పార్టీ సభ్యుల యొక్క పనితీరుపై విశ్లేషించుకున్నామని తద్వారా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్టీ నిర్మాణం,భవిష్యత్తు కార్యాచరణ ప్రజా సమస్యల పరిష్కారానికై ఏ విధంగా పనిచేయాలనే విషయాలపైన చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, ఇందుగుల సర్పంచ్ ఎర్ర కన్నయ్య, జూకూరి నాగయ్య,పతాని శ్రీను, ఊరుగొండ శ్రీను పాల్గొన్నారు.